మన
# ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక: 94 సోమవారం, జనవరి27 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH


## క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన డిప్యూటీ మేయర్



-మన ప్రజా ప్రతినిధి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా

మన ప్రజాప్రతినిధి//జవనగర్ మున్సిపల్: జవనగర్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాజీ నగర్ పరిధిలోని డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ని వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే ఏకైక గొప్ప వృత్తి విలేఖరి అని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక పనిచేస్తూ ప్రత్యేక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పత్రిక యాజమాన్యానికి సిబ్బందికి విలేఖరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## క్యాలెండర్ ఆవిష్కరించిన నిహారిక గౌడ్



-మన ప్రజాప్రతినిధి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన కార్పొరేటర్ నిహారిక గౌడ్ శంకర్ గౌడ్ బూడిద వెంకటేష్

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాజీ నగర్ పరిధిలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన 28వ డివిజన్ కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని వారి చేతుల మీదుగా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నూతనసంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 28వ డివిజన్ కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే ఏకైక గొప్ప వృత్తి విలేఖరి అని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక పనిచేస్తూ ప్రత్యేక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. పత్రిక యాజమాన్యానికి సిబ్బందికి విలేఖరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ అధ్యక్షులు బూడిద వెంకటేష్, అరుకల అనిల్ ముదిరాజ్, బాచుపల్లి రమేష్ చారి, బాచుపల్లి దయాకర్ చారి, యాక చారి, అశోక్ గుప్తా, మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్



-ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే ఏకైక గొప్ప వృత్తి విలేఖర్
-ప్రజలసమస్యలనుఅధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక, ప్రజాప్రతినిధి టీవీ ఛానల్ పనిచేస్తూ ప్రత్యేక పాత్ర పోషిస్తుంది
- జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడాలి ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సము కోచంగా వార్తలు రాయాలన్నారు



మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: నేరేడు చర్ల మండల కేంద్రంలో మున్సిపల్ ఆఫీసులో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని స్థానిక నేరేడు చర్ల మండల్ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మండల అధ్యక్షుడు చిన్న వెంకటరెడ్డి, టౌన్ అధ్యక్షులు సందీప్ రెడ్డి ఆధ్వర్యంలోమన ప్రజా ప్రతినిధి దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే ఏకైక గొప్ప వృత్తి విలేఖరి ప్రతిక్షణం ప్రజల కోసం పరితపిస్తూ ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు వెలుక్కితీస్తూ ప్రజల మనుగడను గెలుచుకొని ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పోరాడుతూ మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ప్రజా ప్రతి నిధి టీవీ ఛానల్ ఇంకా మరెన్నో విజయాలు చేకూరాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు, కౌన్సిలర్లు రణపంగా నాగయ్య, భాష, ఆకార వెంకటేశ్వర్లు,బాల వెంకటేశ్వర్లు, రావుల సత్యం, కొనతం ఆదిరెడ్డి, కొమరాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాలు ప్రారంభం



మనప్రజాప్రతినిధి//అందోల్:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలలో ఈరోజు నడిమి తాండ గ్రామపంచాయతీలో రేషన్ కార్డు 10 మంది లబ్ధిదారులకు, రైతు భరోసా 20 మంది లబ్ధిదారులకు, ఆత్మీయ రైతు భరోసా 14 మంది లబ్ధిదారులకు, ఇందిరమ్మ ఇల్లు 9 మంది లబ్ధిదారులకు మంజూరైన ఉత్తర్వులు మండల స్పెషల్ఆఫీసర్ శ్రీ.కే కరుణాకర్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేయటం జరిగింది. స్పెషల్ ఆఫీసర్ గారు మాట్లాడుతూ ఇది నిరంతర ప్రక్రియ అని రానివారు మళ్లీ మండల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని వాటిని పరిశీలించి మంజూరు చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, యన్.చంద్రశేఖర్,ఎమ్మార్వోమల్లయ్య ,గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రఘునాథ్, అగ్రికల్చర్ ఆఫీసర్,రాజేష్కుమార్ , అల్లాదుర్గం మండల కార్యాలయ సూపరిండెంట్ కే శంకర్ , యం ఈ ఓ ధనుంజయ గారు,ఎంపీ ఓ లింగప్ప , ఏపీవో సుధాకర్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ , బాలకిషన్ , మహేష్ , చంద్రశేఖర్ఆయా మండలాలకు సంబంధించిన పార్టీ నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓ లు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



మనప్రజాప్రతినిధి//అందోల్:మెదక్ జిల్లా అల్లాదుర్గ్ మండలం ముస్లాపూర్ గ్రామంలో గల ఎం జి ఎస్ ఫంక్షన్ హాల్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఎం .దేవభూషణం గారు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మరియు గ్రామ పంచాయతీ సెక్రెటరీ వివిధ పార్టీ నాయకులు యువకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జెండా ఆవిష్కరణలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫంక్షన్ హాల్ మేనేజ్మెంట్ డైరెక్టర్, దేవభూషణం కిష్టయ్య, రాములు, సాయిబాబు ,మల్లేశం, ప్రకాష్ పోచయ్య ,మల్లేశం, సాయిలు, శంకర్ ,రాజు, సంతోష్ ,జోగినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన నేరేడుచర్ల ఎస్సై,ఎమ్మార్వో



-మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన నేరేడుచర్ల ఎమ్మార్వో సురగి సైదులు,ఎస్సై రవీంద్ర నాయక్
-జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడాలి
-ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు ప్రభుత్వానికి చేరవేయాలి
-ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సం కోచముగా నిర్భయంగా వార్తలు రాయాలి
-పత్రిక రంగంలో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక, ప్రజా ప్రతినిధి టీవీ ఛానల్ ప్రత్యేక గుర్తింపు
-ప్రభుత్వానికి ప్రజలకి వారధిగా ఉండి ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేయడంలో ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా కీలకమైన పాత్ర పోషిస్తుంది
-మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ప్రజల్లో మరింత ముందుకు దూసుకెళ్లాలని కోరుకుంటున్నాం



మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: నేరేడుచర్ల ఎమ్మార్వో ఆఫీసులో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని స్థానిక నేరేడు చర్ల మండల్ ఎమ్మార్వో ఆఫీసులో ఎమ్మార్వో సురగి సైదులు, ఎస్సై రవీందర్ నాయక్ ఆధ్వర్యంలోమన ప్రజా ప్రతినిధి దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే ఏకైక గొప్ప వృత్తి విలేఖరి ప్రతిక్షణం ప్రజల కోసం పరితపిస్తూ ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు వెలుక్కితీస్తూ ప్రజల మనుగడను గెలుచుకొని ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పోరాడుతూ మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ప్రజా ప్రతి నిధి టీవీ ఛానల్ ఇంకా మరెన్నో విజయాలు సాధించిలి అన్నారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్న వెంకటరెడ్డి టౌన్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు, కౌన్సిలర్లు రణపంగు నాగయ్య,భాష, ఇంజమూరి వెంకటయ్య, బాల వెంకటేశ్వర్లు, రావుల సత్యం, కొనతం ఆదిరెడ్డి, మారయ్య గౌడ్, కొమరాజు వెంకట్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# మన ప్రజాప్రతినిధి పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



–మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఓబీసీ అధ్యక్షులు గజ్వేల్ శంకర్ విజయలక్ష్మి

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ సంతోష్ నగర్ పరిధిలోని గణతంత్ర దినోత్సవ సందర్భంగా గజ్వేల్ శంకర్ విజయలక్ష్మి మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తదనంతరం వారి చేతుల మీదుగా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓబీసీ అధ్యక్షులు గజ్వేల్ శంకర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే ఏకైక గొప్ప వృత్తి విలేఖరి అని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక పనిచేస్తూ ప్రత్యేక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పత్రిక యాజమాన్యానికి సిబ్బందికి విలేఖరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# నాలుగు పథకాలు ప్రారంభించిన దేవేందర్ రెడ్డి




మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా మండల పరిధిలోని ధమ్మక్కపల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం లో జనవరి26 నా నాలుగు పథకాలు అయినా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు పథకాల ప్రారంభోత్సవం చేసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేసిన డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దిలీప్ నాయక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, గ్రామ స్పెషల్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఏవో, అగ్రికల్చర్ ఎఈఓ మౌనిక, గ్రామ తాజా మాజీ సర్పంచ్ నీల మల్లేశం, ఉపసర్పంచ్ పోతుగంటి వికాస్ రెడ్డి, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర నాగారం: మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం మున్సిపల్ కార్యాలయంలో 76 వ గణతంత్ర దినోత్సవాన్ని వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది నాగారం మున్సిపాలిటీ కార్యాలయం మరియు రంపల్లి వార్డు కార్యాలయంలో కమిషనర్ భాస్కర్ రెడ్డి జాతీయ జెండా పతాక ఆవిష్కరించారు అనంతరం నాగారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి మాట్లాడుతూ (5) సంవత్సరాల పదవీ కాలంలో నాగారం మున్సిపాలిటీ అభివృద్ధి కి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియచేసారు.కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది ప్రాణాలర్పించినారని, భారత దేశంలో తయారు చేసిన వస్తువులనే అందరూ కొనుగోలు చేయాలని విదేశీ వస్తువులను బహిష్కరించాలని కోరుచూ ప్రతి ఒక్కరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోసం సభ్యులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




మనప్రజాప్రతినిధి//ఆందోల్:మెదక్ జిల్లా అల్లాదుర్గ్ మండలం ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఎమ్మార్వో మల్లయ్య జండా ఆవిష్కరణ చేయడం జరిగింది .మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ముస్లాపూర్ గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరపడం జరిగింది. గ్రామపంచాయతీ వద్ద ముందుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజ్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. తదనంతరం గ్రామంలో ఉన్న సంఘాల వద్ద గ్రామపెద్దలు, యువజన సంఘా ల నాయకులు మరియు ప్రజలు వాడవాడల తిరుగుకుంటూ నినాదాలు చేసుకుంటూ జెండాలు ఎగరవేయడం జరిగింది. అనంతరం మండల ప్రజా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం మేరీ జోన్, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రమేష్ సార్ గారు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు ఉపన్యాసాలు ఇవ్వడం,అలాగే డ్యాన్స్ ప్రోగ్రాం లో పాల్గొని అందరిని ఉత్సాహ పరిచినారు.అనంతరం ఆటల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ మాజి సర్పంచ్ లు, ఎంపీటీసీ మరియు గ్రామంలో ని పెద్దలు పాల్గోని విజయవంతం చేయడం జరిగింది.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు





మనప్రజాప్రతినిధి//జవహర్ నగర్:జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా76వ గణతంత్ర దినోత్సవ వేడుకలుమేయర్ శాంతి డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ కమిషనర్ డాకు నాయక్ :జవహర్ నగర్ మునిసిపల్ కార్యలయం నందు మేయర్ దొంత గాని శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా కమిషనర్ డాకు నాయక్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డాకు నాయక్, డిప్యూటి మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా,మునిసిపల్ మేనేజర్ నగేష్ బాబు , ఆర్ ఓ వెంకటేష్ , జూనియర్ అసిస్టెంట్ లు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మరియు మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
# గణతంత్ర దినోత్సవ వేడుకలు



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది జాతీయ జెండా పతాక ఆవిష్కరించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది ప్రాణాలర్పించినారని, భారత దేశంలో తయారు చేసిన వస్తువులనే అందరూ కొనుగోలు చేయాలని విదేశీ వస్తువులను బహిష్కరించాలని కోరుచూ ప్రతి ఒక్కరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కొత్త రేషన్ కార్డులు మంజూరు

-అర్హులందరికీ కొత్త పథకాలు అందిస్తాం
-మండల స్పెషల్ ఆఫీసర్ ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ పి,డి హైమావతి



మనప్రజాప్రతినిధి//చేగుంట:అర్హులైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం అందించే 4 కొత్త పథకాలను నేడు చేగుంట మండల పరిదిలోని జైత్రం తండా లో మండల స్పెషల్ ఆఫీసర్ హైమామతి (ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ పి, డి ), మండల తాసిల్దార్,ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రారంభించారు,మండల స్పెషల్ ఆఫీసర్ హైమావతి మాట్లాడుతూ తండా లో రైతు భరోసా,100%మందికి ఇందిరమ్మ ఇండ్లు107, మందికి,ఆత్మీయ భరోసా03 కి , కొత్త రేషన్ కార్డులు 81,మందికి గ్రామంలో పథకాల లబ్ధిదారులు ఎంపికయ్యారని ఆమె ఈ కార్యక్రమ నికి ముఖ్యఅతిథిగా హాజరయి పథకాలను ఆవిష్కరించి, లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీ లను అందజేశారు.

ఈ సందర్భంగా తాసిల్దార్,సత్యనారాయణ, ఎంపీడీవో చిన్నారెడ్డి మాట్లాడుతూ ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న ప్రజలకు ఇలా 100% ఇవ్వడం సంతోషకరమైన విషయం అని అన్నారు, ఈ కార్యక్రమం లో తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో చిన్నారెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ హరి ప్రసాద్, ఏపీవో, శ్వేత, ఏ ఈ ఓ కళ్యాణి, ఎంపీ ఓ, సొసైటీ చైర్మన్ మేకల పరమేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ కుమార్, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీ లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి లో ఘనంగా
# గణతంత్ర వేడుకలు



సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం విశ్వశాంతి విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పి కల్పించారు. భారత స్వాతంత్రం కొరకు తమ ధన,మాన, ప్రాణాలను అర్పించిన సమరయోధులకు పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. వారి సేవలను గుర్తు చేసుకున్నారు.భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు , భగత్ సింగ్ , రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి తదితర జాతీయ నాయకుల వేషధారణలు, సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




మనప్రజాప్రతినిధి//వరంగల్: రిపబ్లిక్ డే పురస్కరించుకొని వరంగల్ పట్టణం రామన్నపేటలోని ఫ్లవర్స్ ల్యాండ్ పాఠశాల లో పాఠశాల మేనేజ్మెంట్ మరియు వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు పాల్గొని జాతీయ జెండా పతాకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమం లో వనిత క్వీన్స్ హన్మకొండ పీ ఎస్ టి లు మరియు సభ్యులు, పతాకావిష్కరణ అనంతరం విద్యార్థులకు రిపబ్లిక్ డే ఎందుకు జరుపుకుంటారు. రిపబ్లిక్ డే విశిష్ట గురించి తెలిపారు. విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. క్లబ్ ప్రెసిడెంట్ వందనపు బిందు మాట్లాడు వాసవి వనిత క్వీన్స్ క్లబ్ పేద పిల్లలకు అండగా ఉంటూ విద్యార్థులకు విద్యతోపాటు అన్ని రంగాల్లో విద్యార్థులు వ ు ు ం ద ు ం డ లా ఎంకరేజ్మెంట్ చేస్తూ కొన్ని ఉచితంగా విద్యకు ఉపయోగపడేలా కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సంక్రాంతికి విద్యార్థుల చేత మన పండగ విశిష్టత గురించి తెలిపే విధంగా సంస్కృతి పాఠశాలలోముగ్గుల పోటీల్లో నిర్వహించారు. పాల్గొన్న విద్యార్థులందరికీ విజయం అనేది అందరిదీ అనే మాటతో విద్యార్థులందరికీ బహుమతులు ఇవ్వడం జరిగింది. తనకి కార్యక్రమంకు సహకరిస్తున్న క్లబ్బు సభ్యులకు,పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులకు వీ సీ వనిత క్వీన్స్ హనుమకొండ వందనపు బిందు ప్రెసిడెంట్,నామ షర్మిల సెక్రటరీ,పబ శ్వేతా ట్రెజరర్, మరియు సభ్యులు పాల్గొన్నారు.




# కన్నుల పండుగగా శివ కళ్యాణం

- దుద్దెడ శంబు దేవుని దర్శనానికి
తరలిన చుట్టూ పక్క గ్రామాల ప్రజలు
- శివపార్వతులను దర్శించుకున్న
ప్రముఖ నాయకులు
-నేటి తో ముగియనున్న
బ్రహ్మోత్సవాలు



మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:దుద్దెడ గ్రామంలో వెలిసిన స్వయంభూ శంభు దేవుని కల్యాణోత్సవం ఆదివారం మధ్యాహ్నం వేల్లాదిగ తరలివచ్చిన భక్తుల మధ్య కన్నుల పండుగగా జరిపించారు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు. శివ నామాల హోరులో, పురోహితులు గొల్లపల్లి రఘురామ శర్మ, శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాల జరిగిన శివపార్వతుల కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో తిలకించి పరవశించారు భక్తులు. వార్షిక బ్రహ్మోత్సవాలలో మూడవ రోజుఅయిన ఆదివారం ఉదయం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను స్థానిక హనుమాన్ దేవాలయం నుండి మేళ తాళాలు, కోలాటాలు, నృత్యాలతో ఎదుర్కోలుగా కళ్యాణ వేదికకు తీసుకొని వచ్చి కళ్యాణ క్రతువును నిర్వహించారు. కళ్యాణం లో భాగంగా స్వామివారి తరపున గ్రామానికి చెందిన నర్ర సవిత రాఘవ రెడ్డి కుమార్తె బండి కీర్తి మాధవ రెడ్డిలు వ్యవహరించగా అమ్మవారి తరపున సికింద్రాబాద్ కు చెందిన నీలిమ మహేశ్ దంపతులు కన్యాదానం చేశారు. శివపార్వతుల కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా స్వయంభూ శంభు దేవాలయ ట్రస్ట్ ఏర్పాట్లు చేసారు. అనంతరం బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రముఖులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజారాధా కిషన్ శర్మ పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆదివారం రాత్రి దుద్దెడ గ్రామంలో రథోత్సవం జరిపిన పిమ్మట కళ్యాణ మహోత్సవంముగుస్తుంది అని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కు చెందిన దాతలు ఉప్పల రాధ,పద్మ,శ్రీనివాస్ ఆలయ ట్రస్టు అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, సభ్యులు తాజా మాజీ సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్, పెద్ద0కుల్ శ్రీనివాస్, పెద్ది కుమార్, గోనె శ్రీనివాస్, నూనె కుమార్, వడ్లకొండ శ్రీనివాస్, మంచాల చిన్న శ్రీనివాస్, దేశాయి రెడ్డి, అమీరిశెట్టి వెంకటేశం, మంచాల కృష్ణమూర్తి, పెద్ది నరసయ్య, అనంతుల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన
# పోలీసు కమిషనర్






మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం76 వ. భారత గణతంత్ర దినోత్సవం పురస్కారించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు పోలీస్, హోంగార్డు, మినిస్ట్రీయల్ స్టాఫ్ సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ..మన ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేస్తూ..మన వంతు భాద్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని, సిబ్బంది తమ విధులను భాద్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్తకు మంచి పేరు ప్రతిష్ట తీసుకురావడానికి కృషి చేయాలని సిబ్బందికి సూచిస్తూ..ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలోలిశ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్ పర్సన్ (పోలీస్ కమిషనర్ సతీమణి) శ్రీమతి నిష్ఠాశర్మ జెండా ఆవిష్కరించారు. ఆనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు. సిఏఆర్ హెడ్ క్వార్టర్స్, సిటిసిలి( సిటిసి)పోలీస్ శిక్షణ కేంద్రంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్ ,సిటీ ఆర్మడ్ రిజర్వు హెడ్ క్వార్టర్స్ ఏ ఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్,ఆడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాద్ రావు, ఎఆర్ ఆడిషనల్ డీసీపీలు కుమారస్వామి, విజయబాబు,ట్రైనీ ఐపిఎస్ రుత్వక్ సాయి ఏసీపీ లు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో
# గణతంత్ర దినోత్సవ వేడుకలు



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం ఎస్పీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ 76 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు మరియు సిబ్బందికి 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేసారు.మన వంతు భాద్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని,పోలీసు అధికారులు సిబ్బంది తమ విధులను భాద్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు,ప్రతిష్టలు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు,శ్రీనివాస్,జిల్లా కార్యాలయ ఏఓ మంజ్యా నాయక్ మరియు ఆర్ఐలు,సీఐలు,ఎస్సైలు, జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ మరియు ఓఎస్డి కార్యాలయం నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అడిషనల్ ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్‌లి 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హేమచంద్రపురం నందుగల జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు మరియు ఓఎస్డి కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రగతి పథంలో నడిపించడమే కాంగ్రెస్ లక్ష్యం



మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:-తుంకుంట నర్సారెడ్డి,గాంధీజీ కలలుగన్న గ్రామాల అభివృద్ధినే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి.ఆదివారం నాడు సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నుండి మంజూరు పది లక్షల రూపాయల వ్యయం తో సీసీ రోడ్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసాక అయన మాట్లాడుతు పల్లెల అభివృద్దె ప్రగతికి పట్టుకొమ్మలని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పడతామని నర్సారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వాసరి లింగారావు, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు, కనకరములు, పెద్దంకుల శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ గజ్వేల్ సుదర్శన్ సీనియర్ నాయకులు బట్ట పరశురాములు, కొలుపుల గంగాధర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్

-అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
-హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
-ఉత్తమ ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంస పత్రాల అందజేత



మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల:గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్యాంప్ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ



వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి పనులు, వివిధ పథకాల సందేశాన్ని కలెక్టర్ వివరించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అందజేసి, అభినందించారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలుగణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నృత్యాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ప్రతిష్టాత్మక పథకాల పై సీఎం వివరణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ పై గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు.

## యువతను మేల్కొలిపే మహార్ణవ ఘోష

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా: సగటు భారతీయుని, దేశాభిమాని యొక్క మనసుల్లో తొలుస్తున్న ప్రశ్నలను, భావాలను మరియు భయాలను ఆవిష్కరించిన కవితా సంకలనం "మహార్ణవ ఘోష" కవి రచయిత దేశప్రేమికుడు అయిన అట్లూరి వెంకటరమణ ఘోష ఈ కవిత సంకలనం.ప్రపంచీకరణ తర్వాత అభివృద్ధి ఎంత వేగంగా జరుగుతుందో మరోపక్క పాశ్చాత్య సంస్కృతి అనుకరణతో భారతీయ విలువలు సంస్కృతి సాంప్రదాయాలు, దేశభక్తి అంతే వేగంగా దిగజారుతున్నాయి. విలువలతో కూడిన విద్య కోసం భూతద్దం పెట్టి వెతికితేగాని అక్కడక్కడ కనపడటం లేదు. ప్రస్తుతం విద్యార్థుల తీరు చూసి,యువత పోకడలను చూసి, స్వాతంత్ర సమర వీరుల గురించి తెలుసుకోవాలని కనీస ఆసక్తి లేకపోవడం చూసి, స్వాతంత్ర్య దినోత్సవానికి ..గణతంత్ర దినోత్సవానికి తేడా కూడా తెలియని యువతను చూసి విసుగు చెంది ఎంతో ఆవేదనతో 'కవి అట్లూరి' రాసిన కావ్యం మహార్ణవ ఘోష ఈ కవితా సంకలనంలో దేశ నేతల గురించి త్యాగనిరుతిని చాటిన స్వాతంత్ర సమరయోధుల గురించి, నేటి యువతకు కావలసిన విషయాల గురించి రాశారు అట్లూరి వెంకటరమణ. మొత్తం 33 కవితలు గల ఈ సంకలనంలో ఒక్కో దానిలో ఒక్కో అంశాన్ని స్పృశించాడు కవి అట్లూరి మొదటి కవితలోనే కవి తన ఉద్దేశం ఏమిటో ప్రయత్నం ఏమిటో లక్ష్యం ఏమిటో స్పష్టంగా తెలియజేశాడు నా ప్రయత్నం ఒక్కటే



నహీమ్ ఖమ్మం సాహితీ విమర్శకులు



"మహార్ణవ ఘోష" కవి.. అట్లూరి వెంకటరమణ

సమస్త వ్యసనాలకు దూరంగా యువశక్తిని చైతన్యపరచటం రైతు కష్టాన్ని ప్రతి ఒక్కరి దృష్టికి తేవటం నా ప్రయత్నం ఒక్కటే నైతిక విలువల సంపదను యుగయుగాల కు చిరస్థాయిగా నిలపటం గురు శిష్య పరంపర మహెూజ్వల కాంతిని విశ్వవ్యాప్తం చేయటం..అంటూ తన ప్రయత్నాన్ని మహెూజ్వలయుద్ధం ఇది" కవితలో తెలియజేశాడు వారి త్యాగమే మన బ్రతుకు"కవితలో ఈనాటి యువతకు ఆనాటి త్యాగాలు చెప్పేది ఎవరు?పాఠ్యాంశాలుగా బోధించేది ఎవరు? ఉరితాళ్ళు, తూటాలతో బలైన శరీరాలు తెలిపిన సందేశాలను ఎలుగెత్తి చాటేదెవరు?వారి పోరాట ఫలితమే ఈనాటి మన శ్వాస, మన బ్రతుకు, మన ఉనికి "అని ఆవేదన వెలిబుచ్చాడు కవి స్వాతంత్రం అంటే సెలవు దినం కాదు' కవితలో భూమిని చీల్చిన భూకంపం ఆకాశాన్ని కదిలించిన మెరుపు సహనం ఓర్పు శాంతితో పోరాటం ఒకవైపు ఉద్వేగం ఆవేశం పరాక్రమం మరోవైపు రెండింటి ఆశయం ఒకటే అదే నేటి స్వాతంత్రం స్వేచ్ఛ వీరి గురించి నేటి యువత తెలుసుకోవాలని కోరుకుంటాడు కవి 'క్షణక్షణం వారి స్మరణ మన విధి' అంటాడు యువత అంటే ప్రచండ శక్తి యువత అంటే ప్రళయకాల రుద్రాంశ యువత అంటే కాలాన్ని పరిగెత్తించే కాలమాని అటువంటి యువత ఈ వెలుగు రేఖలను అందుకోవాలంటే చీకట్లను చీల్చాలి తప్పించండి ...శోధించండి ...సాధించండి" అంటూ యువతకు దిశా నిర్దేశం చేస్తున్నాడు ఈ తరం కవి అట్లూరి. 'మీ నిర్ణయం మన భవిత' కవితలో ఓటు అంటే వజ్రాయుధమని ఏడు పదుల దేశం చెప్తుంటే స్వేచ్ఛతో ఆలోచించి సరైన నాయకులను ఎన్నుకోవాలని కవి నేటి యువతకు సూచించాడు. ఇలా ఈ సంకలనంలో భిన్న అంశాలతో జాతిని జాగృతం చేసే చిరు ప్రయత్నం చేశాడు కవి ప్రపంచమా మారవా '...కవితలో పర్యావరణ కాలుష్యం గురించి వాపోయాడు కవి మనిషి ఇక మారడా ?అని ఆక్రోశించాడు.ఎంతోమంది దేశ నాయకుల గురించి వారి త్యాగాల గురించ శాస్త్ర సాంకేతిక, ఆర్థిక రాజకీయ రంగాలలో వారు తీసుకొచ్చిన పెనుమార్పులు గురించి ఫలాల గురించి తన కవితలలో చాలా చక్కగా ప్రతి ఒక్కరికి అర్థమయ్యే భాషలో రాశాడు కవి అట్లూరి ఏదేమైనా యువతలో అడుగంటుతున్న దేశభక్తి, మానవ విలువలను గుర్తుచేస్తూ వాటిని యువతలో పెంపొందించాల్సిన బాధ్యత, ఆవశ్యకత నేటి గురువులపై ప్రభుత్వాలపై ఉందని కవి కోరుకుంటున్నాడు. జాతీయ పండుగలు అయిన ఆగస్టు 15, జనవరి 26 న సెలవు ప్రకటించకుండా విద్యాలయాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించాలని ఆనాటి అమరవీరుల త్యాగాల గురించి, వారి పోరాటాల గురించి నేటి విద్యార్థులకు తెలియజేయాలన్నీ ఆశిస్తున్నాడు కవి అట్లూరి వెంకటరమణ ప్రస్తుతం మన దేశానికీ కావాల్సింది రెడీ మెడ్ దేశభక్తులు, వాట్సాప్ దేశభక్తులు కాదు. మన దేశ చరిత్ర గురించి తెలిసి భారతీయ విలువలను సంప్రదాయాలను కాపాడుతూ, దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి పథం వైపు నడిపించి ప్రపంచ దేశాలలో ఉన్నత స్థానానికి తీసుకెళ్లే యువత కావాలి. నేటి తర యువత తప్పక తెలుసుకొని తీరవలసిన అంశాలను తెలియజేస్తూ రాసిన ఈ కవితా సంకలనం అభినందనీయం.కవి అట్లూరి కలం నుంచి యువతను మేల్కొలిపే మరిన్ని రచనలు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల:అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆదే శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ అర్బన్ మండలం శభాష్ పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై



-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

లబ్దిదారులకు అందజేశారు.అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీనీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ఇల్లు రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఇంకా ఆయా గ్రామాల్లో పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోని వారు ఉంటే సంబంధిత కార్యాలయాల్లో అర్జీలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్, వేములవాడ ఎంపీడీవో మల్హోత్రా తదితరులు పాల్గొన్నారు

## దమ్మైగూడలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మన న్రపజాప్రతినిధి//మేడ్చల్ కీసర దమ్మాయిగూడ: దమ్మాయిగూడ మున్సిపాలిటీ లో 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో మరియు అహ్మద్ గూడ వార్డు ఆఫీస్ లో దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఏ.నాగమణి గారిచే జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి , కమిషనర్ ఏ.నాగమణి, డి.ఈ.ఈ ఎస్ బాల మురళి , మేనేజర్ ఏ.వెంకటేశం,కౌన్సిలర్లు నాను నాయక్, నాగయిపల్లి సుజాత, సంపన్ బోల్ స్వప్న , గోగుల సరిత, గురువెల్లి వెంకటరమణ ,పాండాల అనురాధ , వసుపతి రమేష్ గౌడ్ ,మాదిరెడ్డి నరసింహారెడ్డి, మోర మౌనిక,రామారం శ్రీహరి గౌడ్,కో ఆప్షన్ సభ్యులు,వహిదా బేగం ,సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, ప్రజా ప్రతినిధులు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మనప్రజాప్రతినిధి//జనవరి 26: తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తొర్రూర్ రోడ్డు సమీపంలో ఉన్న మండల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరిగిన 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక విలేకరులందరూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పత్రికల ద్వారా వివరిస్తూ సామాన్య ప్రజలకు అందేలా కృషి చేయాలని అన్నారు అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను అధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ప్రజా వాయిస్ ఎడిటర్ భైరబోయిన వెంకటేశ్వర్లు ,తెలంగాణ సాక్షి ఎడిటర్ కందుకూరు లక్ష్మయ్య మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లెపాక కృష్ణ ప్రధాన కార్యదర్శి బి రాములు నాయక్ ఉపాధ్యక్షులు షేక్ చాంద్ పాషా, కొమ్ము ప్రవీణ్ కోశాధికారి లింగాల సురేష్ నిమ్మల వీరస్వామి, భేతు ప్రవీణ్ ,పోతరాజు కృష్ణ, మల్లేష్ మురళి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

